బలహీనత కాదు గాని అవే వారి బలము.

క్రీస్తు సంఘములలో స్త్రీలను నాయకత్వపు స్థానములలో యుంచ గోరువారు, నిజానికి వారినికించ పరచుచున్నారు. వారు స్త్రీలను, పురుషులను దేవుని గ్రహించుకొనరు. ఆయన రాజ్యములో గొప్పవాడు అందరికి పరిచారకుడని యేసు చెప్పారు (మత్తయి 23:11). పరిచర్యలో తరుచు గొప్పవారు స్త్రీలే. సంఘములో పురుషులు నాయకత్వము వహించాలని దేవుడు కోరియున్నారు (1 తిమోతి 2:8; 3:1). స్త్రీలను వారికి సహకారులుగా నియమించారు.

స్త్రీలు వినయ విధేయతలు అణుకువ కలిగి తమ నీతివంతమైన ప్రవర్తన వలన బహు బలమైన వారుగా యుండాలి. దేవుని ప్రణాళికయై యున్నది. భక్తిగల స్త్రీలు తమ సహచరులుగా యున్నప్పుడు పురుషులు ధైర్యములోను విశ్వాసములోను బలవంతులగుదురు. మన సంఘములో యున్న ఆత్మీయ దెబొరాల కొరకు దేవుని స్తోత్రము. విశ్వాసులైన పురుషులు వారి విలువను గుర్తించి, ఘనపరచవలెను.

- బిల్ బోయేడ్




# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ
ఆంధ్రప్రదేశ్ - 533 001.
ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547
ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 44 మార్చి - 2023 సంచిక -8


## క్రీస్తునందలి విశ్వాసము

మానవ జీవితములో విశ్వాసము ఒక అతి ప్రాముఖ్యభాగమై యున్నది. మానవులు దేవునికిష్టులుగా యుండవలెనంటే విశ్వాసము అత్యవసరము. దేవుని వాక్యము ఇట్లనుచున్నది. “విశ్వాపము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయనయున్నాడనియు తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను'' (హెబ్రీ 11:6). దైవప్రేరిత సత్యవాక్యమును బట్టి దేవునికిష్టుడుగా యుండుటకు ఆయన నుండి ఫలమును లేక ఆశీర్వాదములను పొందుటకు ఆయనను వెదకి కనుగొనుటకు ఒకడు విశ్వాసము కలిగియుండవలెనని మనము గ్రహించుకొనగలము. అంతేకాకుండా ప్రభువు వలన దీవించబడవలెనంటే దేవుని కుమారుని యందు విశ్వాసము కలిగియుండుట అత్యవసరము. “నేను ఆయనననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనే మరణింతురని'' యేసు చెప్పెను (యోహాను 8:24).

క్రీస్తునందు విశ్వాసముంచుట అంటే యేమిటి? అవిశ్వాసము వలన కలుగు పర్యవసానములు నిత్యమైనవి గనుక మనము క్రీస్తునందలి విశ్వాసము యొక్క నిజతత్వమును పరించి తెలుసుకొనుట ఎంతో మంచిది. విశ్వాసము హృదయ సంబంధమైన క్రియమని చెప్పుట సత్యమే. నీతికలుగునట్లు ఒకడు హృదయములో విశ్వసించును అని వ్రాయబడియున్నది (రోమా 10:9,10). అయినను కూడ విశ్వాస ఫలములు బయటకు కనబరచ వచ్చును. "క్రియలు లేకుండ నీ విశ్వాసము నీకు కనబరతునని" యాకోబు 2:18లో వ్రాయబడి యున్నది. నీ విశ్వాసమును నాకు కనపరచుము నేను నా క్రియలచేత నా విశ్వాసము నీకు కనబరతునని" యాకోబు 2:18లో వ్రాయబడి యున్నది. నీ విశ్వాసమును నీకు కనబరుతునను మాటలను మీరు గమనించగోర్తాను.

దేవునికిష్టునిగా యుండగోరుచున్న యెడల ఒకడు దేవుని యందు తప్పక విశ్వాసముంచవలెను. క్రీస్తునందు రక్షింపబడవలెనంటే యేసుక్రీస్తునందు విశ్వాసము అవసరము. అందువలన క్రీస్తు నందు విశ్వాసముంచుట యనగా యేమిటో తెలుసుకొనుట చాలాఅవసరము మనలో విశ్వాసమును జనింపజేయు శక్తిగల దేవుని వాక్యము క్రీస్తునందలి విశ్వాసమును గూర్చిన నిజలక్షణములను మనకు తెలియజేయుచున్నది. క్రీస్తునందు విశ్వాసముంచుట యనగా యేమిటో దేవుని వాక్యము నుండి మనము తెలుసుకొందుము. 1 పేతురు మొదటి అధ్యాయములో క్రీస్తునందలి విశ్వానము యొక్క నాలుగు లక్షణములు మనకు కనబడుచున్నవి.

మొదటిగా క్రీస్తునందు నిజముగా విశ్వసించువాడు ఆయన నిత్య ఉనికియందు విశ్వాసము కలిగినవాడై యుండును. పాత నిబంధన ప్రవక్తలు క్రీస్తు విషయమైన



శ్రమలను గూర్చియు వాటి తరువాత కలుగుబోవు మహిమలను గూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునప్పుడు వారిలో క్రీస్తు ఆత్మయుండెనని అ.పొ. పేతురు మనకు తెలియజేయుచున్నాడు (1పేతురు 1:11). ప్రభువైన యేసుక్రీస్తు యొక్క నిత్యత్వమునందు విశ్వాసము లేనివాడు ఆయనయందు విశ్వాసముంచుట అవసరము : ఆది నుండియు ఏ వాక్యమైతే దేవుడై యుండెనో ఆ వాక్యము శరీరధారియై మనమధ్య నివసించెను. ఆయన ఆదినుండియు సర్వశక్తి గల దేవుడై యుండెను (యోహాను 1:14). కన్య మరియు గర్భములో ఆయన జనింపబడకముందు ఆయన ఉనికిని కలిగి యుండలేదనియు ఆయన కన్యకు జన్మించలేదనియు అనుకొనువాడు అపరిపూర్ణ విశ్వానము కలిగి యున్నాడు. రక్షకుడను పదము యేసుకు ఒక బిరుదుగా ఈయబడెనని కొందరు తలంచెదరు. యేసు అను పదమునకు రక్షకుడని అర్థము నిజమే గాని మత్తయి ఇట్లు వ్రాసెను: "ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు... ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము" (మత్తయి 1:21,23).

యేసుక్రీస్తు మనుష్యరూపము ధరించకముందు దేవుని స్వరూపము కలవాడై యుండెనని అపొ.పౌలు మనకు తెలియజేయుచున్నాడు (ఫిలిప్పీ 2:5,8). దేవుని స్వరూపము కలవాడనుటలో ఆయన దేవుని యొక్క సర్వలక్షణములను కలిగియుండెనని యర్థము. యేసుక్రీస్తు దేవుని స్వరూపము కలిగినవాడైయుండి మనుష్యుల పోలికగాపుట్టి మానవ స్వరూపమును ధరించుకొనెను. యేసు ప్రభువు మానవత్వమును ధరించు కొనెను. యేసుప్రభువు మానవత్వమును ధరించుకొనినను, దైవత్వమును కలిగినవాడై యుండెను. యేసుక్రీస్తు కేవలము మానవుడేయనియు ఆయన ప్రఖ్యాతిగాంచిన మతనాయకుడనియు

నమ్ముచు ఆయన నిత్యమునుండి యున్న సర్వశక్తిగల దేవుడని నిరాకరించువాని విశ్వాసము సరియైనదికాదు.

రెండవదిగా క్రీస్తు నందు విశ్వాసముంచువాడు మానవుల రక్షణార్థమైన ఆయన మరణమునందు విశ్వాసముంచవలెను. క్రీస్తు యొక్క శ్రమలను గూర్చి ప్రవక్తలు ముందుగనే సాక్ష్యమిచ్చిరి. (1పేతురు 1:11). క్రీస్తు మరణమును గూర్చి ప్రవచించిన వారిలో యెషయా ఒకడు మన నిమిత్తము లేక మనకు బదులుగా ఆయన మరణించునని యెషయా ప్రవచించెను: “మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచ బడెను. మన దోషములనుబట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది” (యెషయా 53:5). ఆనాటి మతగువురులతె కలసి సహ జీవనము చేసే విధానమును ఎరుగక యేసు మరణించలేదు గాని ఆయన దేవుని సంకల్పము చొప్పున నీ యొక్కయు నా యొక్కయు పాపముల విషయమై మరణించెను. మన సమాధానార్థమైన శిక్ష ఆయనమీద పడెను అని యెషయా ప్రవచించెను. అంటే మానవులు చేసిన పాపములను బట్టి దేవుని న్యాయతీర్పు ప్రకారము పాపపుశిక్షను మానవులే అనుభవించ వలసి వచ్చినప్పుడు మానవులకు బదులుగా క్రీస్తు ఆ శిక్షను అనుభవించి దేవునికి మానవులకును సమాధానార్థ బలియాయెను. ఈ విషయమును గూర్చి క్రొత్తనిబంధన లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిజెందెను అని విపులముగా చెప్పుచున్నది (1 కొరింధీ 15:1–3). “దేవుని కృపామహదైశ్వర్య మునుబట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధము లకు క్షమాపణ మనకు కలిగియున్నది” యని అపొ.పౌలు చెప్పుచున్నాడు



(ఎఫెసీ 1:7; కొలస్స 1:14). క్రీస్తు రక్తము వలన కలుగు విమోచనను రక్షణను పరిశుద్ధతను నిరాకరించు వారు నిజానికి దేవుని కుమారునే నిరాకరించుదురు. అట్టివారు క్రీస్తు నందు మాకు కూడ నమ్మికకలదని చెప్పుకొనుట యుక్తముకాదు.

మూడవదిగా, క్రీస్తునందు విశ్వాసముంచువాడు యేసుక్రీస్తు యొక్క పునరుత్థానము యధార్థమని అంగీకరించవలెను. క్రీస్తు పునరుత్థా నమునకొక సాక్షియైన పేతురు ఇట్లనెను: మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను” (1 పేతురు 1:3). యేసుక్రీస్తు యొక్క పునరుత్థానము ఒక చారిత్రాత్మక వాస్తవము. మానవుడు దాని నంగీకరించినను అంగీకరించకపోయినను అది యధార్థము. చరిత్రలో ఒకానొక దిన మందు యేసుక్రీస్తు నిజముగా మృతులలో నుండి లేచెను.

యేసుక్రీస్తు యొక్క పునరుత్థా నము యొక్క ప్రాముఖ్యతను మనము గమనించవలెను. అపొస్తలుల కార్యముల గ్రంధములో రికార్డు చేయబడిన ప్రసంగములలో ఆత్మ ప్రేరితులైన బోధకులు క్రీస్తుయొక్క పునరుత్థానముకిచ్చిన ప్రాముఖ్యతను మనము చూడగలము. మృతులలో నుండి లేచుట ద్వారా క్రీస్తు దేవుని కుమారుడుగా మహిమాప్రభావము లతో నిరూపించబడెను (రోమా 1:4). యేసుక్రీస్తు పునరుత్థానము నందు విశ్వాసముంచుటకు మనకు గల ఆధారములేవి? దానిని గూర్చి సాక్ష్యమిచ్చిన వారి సాక్ష్యము నమ్మదగినది! క్రీస్తు మృతులలో నుండి లేచెనని అపొ.పౌలు సాక్ష్యమిస్తూ పునరుత్థానుడైన క్రీస్తును పేతురు

మిగిలిన అపొసత్తలులు మరియు 500 మందికంటె పైగా యున్న శిష్యులు చూచిరని అతడు చెప్పెను (1 కొరింథీ 15:3-8).

యేసుక్రీస్తు మృతులలో నుండి లేచెనని నమ్ముచున్నావా? అట్లయితే ఎందుకు నమ్ముచున్నావు? నమ్మదగిన మనుష్యులు పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి యిచ్చిన సాక్ష్యమును నీవు నమ్ముటవలనేకదా? ఈ సాక్షులు వారి సాక్ష్యము నిమిత్తము తమ ప్రాణముల నైనా కోల్పోయిరిగాని తమ సాక్ష్యమును మాత్రము మార్చలేదు. క్రీస్తు గనుక మృతులలో నుండి లేపబడనియెడల క్రైస్తవ్యము సువార్త ప్రకటన వ్యర్థము. పాపక్షమాపణ అంటూ లేనేలేదు మరియు అపొస్తలు లందరు అబద్ధ సాక్షులగుదురు (1 కొరింథీ 15:13-18).

అయితే దేవునికి స్తుతి కలుగును గాక! యేసుక్రీస్తు మృతులలో నుండి లేచి మరణమునకు లోనైన మానవులకు పునరుత్థానమును పరలోక నిరీక్షణను అనుగ్రహించెను. ఆయన పునరుత్థానుడైన తారువాత తన శిష్యులకిట్లు ఆజ్ఞాపించెను మీరు సర్వలోకములనకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందువారు రక్షింప బడును. నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును (మార్కు 16:15, 16). నీవు యేసుక్రీస్తు నందు విశ్వాసివా? అయితే బాప్తిస్మము పొంది ఆయన సువార్తకు ఈనాడే లోబడదుము!

---

**మేమిచ్చు ఉచిత బైబిలు కోర్సులో చేరండి. 26 పాఠములను పూర్తిచేసి ఒక బైబిలును బహుమతిగా పొందండి :**
**సత్యవాణి**
**పోస్ట్‌బాక్స్ నెం. 80,**
**కాకినాడ - 533 001.**
**ఫోన్ : 98489 98547**



# సంగ్రహముగా మోషే జీవిత చరిత్ర

**0-40 సంవత్సరములు :**

దేవుని పని కొరకు భద్రపరచ బడి సిద్ధపరచబడ్డాడు. యోసేపును ఎరుగని ఫరో కాలములో ఐగుప్తులో మోషే జన్మించాడు (నిర్గమ 1:8). ఫరో కుమార్తె వలన కాపాడబడి ఐగుప్తీయుల సకల విద్యలను అభ్యసించాడు (అపొ.కా. 7:22).

ఒక హెబ్రీయునితో పోరాడు చున్న ఐగుప్తీయుని చంపి మిద్యాను దేశమునకు పారిపోయాడు (నిర్గమ 2:11-15).

**40-80 సంవత్సరములు :**

మిద్యానులో సిప్పోరాను పెండ్లి చేసికొని తన మామా గారి గొర్రెల మందలను కాచేవాడు (నిర్గమ 2:16; 3:1). మండుచున్న పొదలో నుండి దేవునిచే పిలువబడ్డాడు (నిర్గమ 3:2, 4:17).

ఐగుప్తునకు తిరిగివచ్చి ఫరో యెదుట నిలిచి ఇశ్రాయేలీయులైన తన ప్రజలను విడుదలచేయాలని కోరాడు (నిర్గమ 5:1). ఐగుప్తులో తన ద్వారా దేవుడు రప్పించిన పదితెగుళ్లు (నిర్గమ 7:14; 12:36).

ఐగుప్తులో నుండి ఇశ్రాయేలీయులందరు నిష్క్రమించుట మరియు ఎర్రసముద్రములో ఐగుప్తీయుల నాశనమగుట (నిర్గమ 12:31; 14:27, 28).

**80-12 సంవత్సరములు :**

అరణ్యమార్గములో పయనించుట విమోచన సీనాయి కొండ వద్దకు పయనించుట (నిర్గమ 12:37; 19:2). పది ఆజ్ఞలు (నిర్గమ 20:1-26).

ప్రత్యక్ష గుడారమును గూర్చిన హెచ్చరికలు మరియు యాజకత్వ మును గూర్చిన హెచ్చరికలు (నిర్గమ 25:1; 31:11).

వాగ్దాన దేశమును దేవుడు చూపించగా వీక్షించిన తరువాత మోషే మరణించుట (ద్వితీయో 34:1-6).

# క్రీస్తు మన కొక మార్గము నిచ్చెను

అపొస్తలుడైన పేతురు ఇట్లు వ్రాసాడు : "ఆయన జగత్తు పునాది వేయబడక ముందే నియమింప బడెను గాని తన్ను మృతులలో నుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము కడవరి కాలముల యందు ఆయన ప్రత్యక్షపరచబడెను. కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు ఉంచబడి యున్నది. మీరు క్షయ బీజము నుండి గాక శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యము మూలముగా పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనిన వారైయుండి యొకని నొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. ఏలయనగా సర్వశరీరులు గడ్డిని పోలిన వారు. వారి అందమంతయు గడ్డిపువ్వ వలె ఉన్నది. గడ్డి ఎండును దాని పువ్వను రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును. మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే'' (1 పేతురు 21-25). మనలను రక్షించుటకే యేసు ప్రభువు వచ్చెను. ఆయన యొక్క లక్షణములను మనము అలవరచు కొనవలెను (లూకా 17:10; 1 పేతురు 2:21). యేసు యొక్క అంతరంగ లక్షణములను మనము అనుకరించాలి.

మొదటిగా యేసుక్రీస్తు వినయము గలవాడు "నా అంతట నేనే ఏమియు చేయలేను. నేను వినునట్లుగా తీర్పు తీర్చు చున్నాను. నన్ను పంపినవాని చిత్తప్రకారమే ఏయ గోరుదును కాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది'' యని ఆయన చెప్పెను (యోహాను 5:30). అట్టి స్వభావము కలిసియుండుటయే క్రైస్తవుని ధ్యేయమై యుండాలి (ఫిలిప్పీ 2:5-8). దేవుని వాక్యమును బట్టియే క్రీస్తు అట్లు



అనుకరించెను. ''మనమందరము ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు మహిమ నుండి అధిక మహిమ పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆ పోలిక గానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ 3:18).

ఇట్టి వినయత్వమును పౌలు స్వీకరించిన ''పరిశుద్ధులందరిలో అత్యల్పుడవైన నాకు ఈ కృప అనుగ్రహించెను" అని వ్రాసాడు (ఎఫెసీ 3:8). ''జ్ఞానియైన సొలొమోను యెహోవా యందు భయభక్తులు కలిగి యుండుట వినయమునకు ప్రతిఫలము" అని చెప్పాడు (సామెతలు 2:2-4).

రెండవదిగా యేసుప్రభువు నిస్వార్థహృదయుడు. ఏ విషయము లోను ఆయన స్వార్ధపర్వతము ప్రదర్శించలేదు. భౌతిక సంగతులను ఆయన ఎన్నడుకాంక్షించ లేదు. సరిగదా ఆయనకున్నదేదో అది యిచ్చేసారు (అపొ.కా.20:35). మన ప్రభువు యొక్క నిస్వార్ధ లక్షణము దాన్ని ఇచ్చుటలో మనము దీవించబడితిమి. "ఇయ్యుడి అప్పుడు మీకియ్యబడును. అణచి, కుదిలించి దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ బడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని'' ఆయన చెప్పారు (లూకా 6:38). నిజానికి కొరింధులోని సంఘానికి పౌలు ఇట్లు హెచ్చరికచేసాడు "సణుగకొనకయు, బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును. మరియు అన్నిటి యందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతి కార్యము చేయుటకు దేవుడు మీ యెడల సమస్త విధములైన కృపను విస్తరించగలడు" (2 కొరింథీ 9:7-8) క్రీస్తు అనుచరులలో ఎవడును స్వార్ధపరుడుగా యుండకూడదు.

మూడవదిగా యేసు జాలి గలవాడు. "యేసు వచ్చి ఆ గొప్ప జన సమూహమును చూచి వారు కాపరి లేని గొర్రెల వలెయున్నందున వారి మీద కనికరపడి, వారిని అనేక సంగతులు భోధింపసాగెను" (మార్కు 6:34). ఇట్టి అంతరంగ స్వభావము లేకుండా ఎవడు క్రైస్తవుడుగా యుండ నేరడు''. సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయ గలిగి కరుణాహృదయులై క్రీస్తు నందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి" (ఎఫెసీ 4:31, 32).

నాల్గవదిగా యేసు అంతరంగిక ఆనందమును ప్రదర్శించారు. ఆయనను వెంబడించు వారందరికీ ఆయన యేమి ఈయగలడో ఆయన ఎరిగిన వాడై యుండెను. "దొంగ దొంగతనము హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు. గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసు నిశ్చయముగా చెప్పెను. (యెహాను 10:10). ''మన సంతోషము పరిపూర్ణమవుటకూ యేమీ సంగతులను వ్రాయుచున్నాము" అని చెబుతు యోహాను తన మొదటి పత్రికలో వ్రాసాడు (1 యోహాను 1:4).

అయిదవదిగా యేసుప్రభువు యొుక్క అంతరంగ ప్రేమను కనబరచారు. ''మనము దేవుని ప్రేమించితిమని కాదు. తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను. ఇందులో ప్రేమ యున్నది. ప్రియులారా దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మన యొకని నొకడు ప్రేమింప బవద్ధులమై యున్నాము" (1 యోహాను 4:10, 11). మరల ''ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" అని అతడు వ్రాసెను (1 యోహాను 4:19). "ఎవడైనను నేను దేవుని ప్రేమించు చున్నావని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని కూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయన వలన పొంది యున్నాము" (1 యోహాను 4:20, 21).



క్రీస్తు యొక్క లక్షణములను బట్టి మన అంతరంగ పురుషుడు అనుదినము నూతన పరచబడు చున్నాడు (2 కొరింధీ 4:16). యేసుక్రీస్తు యొక్క లక్షణములను గ్రహించుకొని వాటిని మన దైనందిన జీవితములో అలవరచుకొనుటయే మన ధ్యేయమై యుండాలి. వాటిని క్రియారూపముగా ప్రదర్శించాలి.

**– కేత్ మోషేర్**

## ఆయన సిలువ వేయబడక ముందు రాత్రి

1 కొరింధీ 11:23వ వచనమును మనం అనేకసార్లు చదివి యుంటాము. గాని దానిలోని మాటలు నన్ను ఆకట్టుకొనినవి. ప్రభువురాత్రి భోజన ప్రతిష్ఠాపనమును గూర్చి అపొ. పౌలు కొరింధులో యున్న సంఘమునకు వ్రాయుచు "నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి..." అని చెప్పాడు. ఈ లేఖన భాగము చదువుచుండగా "ఆయన అప్పగింపబడిన రాత్రి" యనే మాటలు నన్ను ఆలోచింపజేసినవి. మన ప్రభువు సిలువ వేయబడకముందు రాత్రి అనేక సంగతులు జరిగినవి. వాటిని ఆలోచింతము.

మొదటిగా ఆయన అప్పగింప బడిన రాత్రిని గూర్చి పౌలు యొక్క

వివరణను గమనించుదాము. ఆ రాత్రి యుదా ఇస్కరియోతు అను నతడు క్రీస్తు యొక్క అపొస్తలుడు, అప్పటి వరకు ఆయన మిత్రుడే గాని అతడు మన ప్రభువును ప్రధాన యాజకులకు ముప్పది వెండి నాణెముల కొరకు అప్పగించేసాడు (మత్తయి 24: 14 – 16). యేసుకు మిగతా అపొస్తలులును ఒక మేడ గదిలో పస్కాను ఆచరించుచుండగా యూదా అక్కడ నుండి వెడలిపోయి యూదుల పెద్దల యొద్దకు వెళ్లి యేసు యొక్క ఆచూకీని వారికి తెలియజేసాడు. అతడు వారిని యేసును పట్టుకొనడానికి తోడుకొని వచ్చాడు. "ఆయన ఇంకను మాటలాడుచుండగా పండ్రెండు మందిలో ఒకడగు యూదా వచ్చెను. అతనితో కూడ బహుజన సమూహము కత్తులు గుదియలు పట్టుకొని ప్రధాన యాజకుల యొద్ద నుండియు, ప్రజల పెద్దల యొద్ద నుండియు వచ్చెను. ఆయనను అప్పగించువాడు నేనెవరిని ముద్దుపెట్టుకొందునో ఆయనే యేసు; ఆయనను పట్టుకొనుడని వారికి గురుతు చెప్పెను (మత్తయి 26:47–49). యూదా ఇస్కరియోతు యొక్క ప్రవర్తన సిగ్గుకరమైనది. దురాశతో నిండియున్న తన హృదయము వలన నిరపరాధియైన తన ప్రభువునే అప్పగించేసాడు. "నేను నమ్ముకొనిన నా హితుడు, నాయింట భోజనము చేసినవాడు నన్ను తన్నుటకై తన మడిమెనెత్తెను" అని కీర్తనలు 41:9లో వ్రాయబడి యున్నది.

రెండవదిగా సిలువవేయబడక ముందురాత్రి ప్రగాఢ దు:ఖభరితమైన రాత్రి జనసమూహముతో యూదా రాకముందు గెత్సెమనే వనములో యేసు బహుదు:ఖములోను, బాధలోను నిండియుండెను. "అంతట యేసు గెత్సెమనే అనబడిన చోటికి వచ్చి నేను అక్కడికి వెళ్ళి ప్రార్థన చేసి వచ్చువరకు మీర్కిడ కూర్చుండుడని



శిష్యులతో చెప్పి పేతురును, జెబెదయి యిద్దరు కుమారులను వెంటబెట్టుకొని పోయి దు:ఖపడుటకును చింతాక్రాంతుడగుటకును మొదలుపెట్టెను. అప్పుడు యేసు మరణమగునంతగా నా ప్రాణము బహు దు:ఖములో మునిగి యున్నది" అని చెప్పెను (మత్తయి 26:36–38). తానేమి అనుభవించబోవుచున్నాడో యేసు ఎరిగియుండెను. సిలువ వేయబడుటలో యున్న ఘోరఅవమానమును, బాధను ఆయనకు తెలియును. తాను భరింపబోవుచున్న పాపభారమును ఆయన ఎరిగి యుండెను. ఇదంతయు ఆయన హృదయమును భార భరితము చేసెను. ఆయన మన వలె మనుష్యుడే. మనందరివలె ఆయన బాధలనను భవించెను గాని పాపము లేకుండా యుండెను (హెబ్రీ 4:15).

మూడవదిగా ఆయన అప్పగింపబడిన రాత్రి అంతరంగిక క్షభను ఎట్లు ఎదుర్కొవాలో యేసు ఎరిగి యుండెను. దానిని ఆయన తన పరలోక తండ్రికి అప్పగించారు. "అంత ఆయన కొంత దూరము వెళ్ళి సాగిలపడి నా తండ్రీ సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను" (మత్తయి 26:39). ఇదే ప్రార్థనను ఆయన మూడు సార్లు చేసారు. అది తీవ్రమైన ప్రార్థన. నిష్కల్మష హృదయ ప్రార్థన. ఆయన కోరికను తండ్రికి తెలియజేయుటకు వెనుకాడలేదు. అయినను దేవుని చిత్తానికే తన్ను తాను అప్పగించుకొన్నారు. ఆయన మన:పూర్వకముగా విశ్వాసముతో ప్రార్థించారు. ప్రార్థన ముగించిన తరువాత ఆయన ఆత్మలో నిరాశ చెందినట్లు ఎక్కడా మనం చదువము. తన ప్రార్థన జీవితంలో యేసుప్రభువు ఎన్నడు తడబడలేదు, సంశయించలేదు. పరలోక తండ్రి యేమి చేసినా మేలుకే

చేయునని ఆయన ఎరుగును.

నాల్గవదిగా అది బంధింపబడే రాత్రి. ఇస్కరియోతు యూదా తనతో తీసికొని వచ్చిన జనసమూహము ఒకే ఒక్క ఉద్దేశ్యముతో వచ్చారు. వారాయనను బంధించి ఆ రాత్రే ఆయన పై తీర్పు తీర్చవలెనని యున్నారు. "వారు దగ్గరకు వచ్చి ఆయన మీదపడి ఆయనను పట్టుకొనిరి'' (మత్తయి 26:50). అధికారులు ఒక వ్యక్తిపై ఇట్లు పడుటలో వారి ఉద్దేశ్యమేమిటో మనం గ్రహించుకోగలము. వారు తమ బలాన్ని ప్రయోగింపబూనుకొన్నారు. గాని అంతరంగికముగా వారు బలహీనులే. వారి యొక్క రాజకీయ శక్తిని అడ్డుతగిలేవాడిని ఎట్లు తొలగించుకోవాలో వారికి బాగుగా తెలియును.

అయిదవదిగా యేసు అప్పగింపబడిన రాత్రి ఆయన శిష్యులు పారిపోయే రాత్రి ఆయెను. "అప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి'' యని మత్తయి 26:56లో వ్రాయబడి యున్నది. శిష్యులు ఆయనతో మూడు సంవత్సరములకు పైగా సన్నిహితముగా మెలిగిరి. వారాయన బోధలను, పనులకు, అద్భుతములను వ్యక్తిగతముగా గమనించిరి. ఆయన వారందరినీ ప్రేమించుచున్నట్లు నిరూపించారు. ఆయనే మెస్సీయ యని వారు కూడ అంగీకరించారు. ఆయనే సజీవుడగు దేవుని కుమారుడని పేతురు బహిరంగముగా ఒప్పుకొన్నాడు కూడా. ఆయినను కథ అర్థము తిరిగినప్పుడు ఈ శిష్యులు తమ్మును తాము రక్షించుకొన గోరిరి. ధైర్యము ప్రదర్శింప లేకపోయిరి. వారు నిలబడాలి, ఎదిరించాలని కోరినా ఆ తీవ్ర ఒత్తిడిని తట్టుకొనలేక పోయిరి, పారిపోయిరి.

ఆరవదిగా అది అన్యాయపు రాత్రిగా మారెను. యేసును



పట్టుకొనిన వారు యూదుల ప్రధాన యాజకుని యొద్దకును, శాస్త్రుల యొద్దకును తీసికొనిపోగా వారందరు అక్రమముగా ప్రవర్తించిరి. ఆయనకు వెను వెంటనే తీర్పు జరుగునట్లు వారందరు యూదుల అనేక చట్టములనుల్లఘించిరి. ఆయనపై అబద్ధసాక్షులను కూడా నిలబెట్టిరి. తానే దేవుని కుమారుడనని యేసు ఒప్పుకొనగా, యూదుల పెద్దలందరు దానిని విని గగ్గోలు పెట్టిరి. ఆమాట విని "ప్రధాన యాజకుడు తన వస్త్రము చింపుకొని వీడు దేవదూషణ చేసెను, మనకిక సాక్షులతో పనియేమి? ఇదిగో ఈ దూషణ మీరు ఇప్పుడు విన్నారు. మీకేమి తోచుచున్నదని అడిగెను. అందుకు వారు వీడు మరణమునకు పాత్రుడనిరి (మత్తయి 26:65-66). యూదులు తమ నిర్ణయాన్ని తెలిపారు. యేసు చనిపోవాలి. గనుక వారు పిలాతు యొక్క సమ్మతిని పొందితే చాలు, ఆయనను చంపేద్దామను కొన్నారు. చట్టములు, న్యాయము, రుజువులు ఇంకయేమి అక్కరలేదు. వారి లక్ష్యము ఒక్కటే. ఆయనను ఈ రాత్రే నాశనం చేసేయాలి!

ఏడవదిగా అది నిద్రలేమి రాత్రి, ఆ రాత్రంతయు యేసుని నిద్రపోనే లేదు. యూదులు ఆయనను ఒక చోట నుండి మరొక చోటికి తరలిస్తూ యున్నారు. దానికి తోడు రోమా సైనికులు ఆయనను ఘోరముగా హింసించారు. తెల్లవారేసరికి యేసు బహుగా అలసిసొలసిపోయారు. ఆయను కొంత దూరమైనను తన సిలువను ఎట్లు మోయగలిగారో ఆశ్చర్యమే.

ఎనిమిదవదిగా అది ప్రవచనముల నెరవేర్పు రాత్రి. యేసు యొక్క మరణమును గూర్చి పాత నిబంధన ప్రవక్తలు ముందుగానే ప్రవచించారు. సరిగదా ఆయనను యెరూషలేములో సిలువవేయుదురని యేసు తన

శిష్యులకు ముందే చెప్పారు. ఆ రాత్రి ప్రవచనము వెంబడి ప్రవచనము నెరవేరిన రాత్రి! అయితే ధర్మశాస్త్ర పండితులు గ్రహించగలిగి యుంటే అదంతయు ప్రవచనము నెరవేర్పని తెలిసికొనియుందురు. గాని ఆ రాత్రి వారు అంధులయ్యారు. వారియొక్క జ్ఞానమంతయు, గ్రహింపు అంతయు యేసు యెడల వారికున్న ద్వేషము వలన మూతబడిపోయెను. లేఖనములు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. గనుక లేఖనములను పరిశోధించుడియని యేసు వారికి బోధించారు. ఆయన మాటలను పరీక్షించే కోరిక వారికేమీలేదు. వారి నిర్లక్ష్యము వలన లేఖనముల నెరవేర్పు ఆగిపోలేదు.

ఆహా ఎట్టి రాత్రియో! మానవ చరిత్రలో బహుఅంధకారమయమైన రాత్రి అది. అయితే మానవుని రక్షణార్థమైన దేవుని సంకల్పము నెరవేరుచున్న రాత్రియిది. ఈలోక పాపములకొరకై దేవుని గొర్రెపిల్ల బలి యగుటకు సిద్ధముగా యున్న రాత్రి యిది! అయితే యేసు మరణించిన తరువాత ఆదివారమున అంధకార మంతయు వెలుగుమాయమాయెను. యేసు మరణాన్ని సమాధిని జయించి విజేయుడై తిరిగి లేచారు. తన పునరుత్థానము ద్వారా ఆయన సాతాను యొక్క తలను చితుక గొట్టారు. నాటి నుండి ఇక రాత్రి లేనే లేదు. ఈ లోకమునకు వెలుగైన యేసు ప్రభువు ఆయనను వెంబడించువారి హృదయాల్లో అత్యంత తేజోమయముగా ప్రకాశించుచున్నారు! ఆయన యొద్దకు వచ్చిన వారందరు తమ ఆత్మలకు విశ్రాంతి పొందు చున్నారు (మత్తయి 11:28–30).



# దెబోరా నుండి యేమి నేర్చుకొనగలము?

న్యాయాధిపతుల గ్రంథము 4వ అధ్యాయములో దెబొరా మనకు పరిచయము చేయబడ్డాది. ఆమె యొక్క ప్రవక్తి భార్య మరియు న్యాయాధిపతి (న్యాయ 4:4). ఆమె యొక్క ప్రాధాన్యాతలను ఈ పాత్రలు తెలియజేయుచున్నవి. ఒక ప్రవక్తిగా దేవుని యెడల బాధ్యతగలది. భార్యగా తన భర్తకు, కుటుంబానికి బాధ్యతగలది, ఒక న్యాయాధిపతిగా తన ప్రజల యెడల బాధ్యతగలదియై యుండెను. దెబొరా ఒక బోధకురాలు కాదు. తనకు లేని అధికారమును తాను చెలాయించలేదు. అన్ని విషయములలోను ఆమె అణకువ గలది, సిగ్గుల గొంటిది, సౌమ్యురాలు. అంతరంగిక శాంతిగలదియై తగురీతిగా లోబడియుండెను. 1 తిమోతి 2:9–15లో చెప్పబడిన భక్తి గల స్త్రీవలె ఆమె విశ్వాసముగల స్త్రీ గనుక, పరిశుద్ధత గలదియై శక్తిమంతురాలై యుండెను.

దెబోరా చట్టములను చేయలేదు. న్యాయాధిపతిగా దేవుని శాసనములను ప్రజలు తమకు తాము వర్తింపజేయుటకామె సహాయము చేసెను. యేసుక్రీస్తు వలె బోధించుచు ఆమె గ్రామ గ్రామాలకు తిరుగలేదు. గాని ఆమె సరళ వృక్షము క్రింద కూర్చునప్పుడు తీర్పుకొరకై ప్రజలు తన యొద్దకు వచ్చుచుండిరి (న్యాయా 4:5). పురుషులు వాక్యమును ప్రకటించి ప్రార్థించాలని దేవుడు కోరుచునన్నారు (1 తిమోతి 2:8). పురుషులు ఈ పనిని చేయకపోతే తామే చేయగలమని కొందరు స్త్రీలు తలంచుదురు. అయితే దెబోరా అటువంటిది కాదు. సీసెరాను ఎదురించుటకు బారాకు మనుష్యులకు నడిపంచకపోయినప్పుడు, ఆ పురుషులను దెబోరాయే నడిపించు

టకు ప్రయత్నించలేదు. ఒక ప్రవక్తిగా తాను దేవుని చిత్తమును బాగుగా ఎరిగినదై యుండెను. ఆమె బారాకును పిలువనంపించి అతనిని హెచ్చరించెను. దేవుడు చెప్పిన దానిని బారాకు చేయకుండుటవలన బహుగా నిందించబడియుండెను. అయితే దెబోరా తనతో కూడ వచ్చిన యెడల అతడు వెళ్ళదననెను (న్యాయా 4:6-9). దెబోరా దేవుని స్త్రీ యని అతడెరిగి యుండెను. బారాకు దెబోరా మీద ఆధారపడుట దేవుని మీద ఆధారపడుటయే. అందువలననే హెబ్రీ 11:32లో విశ్వాస వీరుల పట్టికలో అతని పేరు చేర్చబడి యున్నది. జ్ఞానియైన వాడు జ్ఞానముగల స్త్రీ తన వెంట వుంటే విలువను గ్రహిస్తాడు. అతనికి సేనాధిపతిగా యుండుటకు దెబోరా బారాకు వెంట వెళ్లలేదు గాని సహాయకారిగా మాత్రమే యుండెను.

దేవుని ప్రణాళిక చొప్పున బారాకు పదివేలమందిని వెంటబెట్టుకొని తాబోరు కొండ మీద నుండి దిగి వచ్చెను. యిది చూచి సీసెరా కిద్రోను లోయకు బయలువెళ్ళెను. దేవుడు కలుగజేసిన తుఫానువలన ఆ నది ఒప్పొంగెను సీసెరా యొక్క రథములు పనికిరానివాయెను. బారాకును అతని సేనలును కొండ పై నుండి వారి మీదికి వచ్చినప్పుడు కనానీయులు భయపడి పారిపోయిరి, నాశనముగా వించబడిరి. బారాకురాజు కాదు గాని అతడు కానాను రాజులతో పోరాడుటకు జనులను నడిపించెను (న్యాయాధి 5:19).

ఇశ్రాయేలీయులకు దెబోరా ఒక విజయ స్తోత్రగీతమును అనుగ్రహించెను. వారిని రక్షించుటకు ఆ దినమున దేవుడే కలుగ జేసికొనెను. దెబోరా కలుగ జేసికొను వరకు ఇశ్రాయేలీయులు అణగద్రొక్కబడిన వారైరి (న్యాయాధి 5:6-11). తాబోరు కొండ పై నుండి బారాముకు పురిగొల్పెను (న్యాయా 5:12-19). సీసెరా యొక్క



రథములు కొట్టుకొని పోవునట్లు దేవుడు గొప్ప ప్రళయమును వారి మీదికి రప్పించెను. కనానీయుల అధిపతియైన సీసెరాను యాయేలు అను స్త్రీ హతము చేసెను. న్యాయాధిపతులు 5:24-26లో ఆమె యొక్క ఉదంతము ఇట్లు తెలియజేయబడినది : "కనానీయుడైన హెబెరు భార్య యాయేలు స్త్రీలలో దీవెన నొందును అతడు దాహమడిగెను. ఆమె పాలు తెచ్చి యిచ్చెను. సర్దారులకు తగిన పాత్రతో మీగడదెచ్చి యిచ్చెను. ఆమె మేకును చేత పట్టుకొనెను. పనివాని సుత్తెను కుడి చేతపట్టుకొని సీసెరాను కొట్టెను. వాని తలను ఆమె పగుల గొట్టెను. ఆమె అతని తలను సుత్తెతో కొట్టగా అది పగిలెను'' (న్యాయా 5:24-26).

సీసెరా యొక్క మరణశీతమును దెబోరా ఇంకా ఇట్లు గానము చేసెను : "అతడు ఆమె కాళ్ల యొద్ద కృంగి పడెను. అతడెక్కడ కృంగెనో అక్కడనే పడి చచ్చెను" (న్యాయాధి 5:27, 28). ''యెహోవా నీ శత్రువులందరు ఆలాగుననే నశింతురు. ఆయనను ప్రేమించువారు బలముతో ఉదయించు సూర్యునివలె నుందురు" అని దెబోరా పాడెను (న్యాయా 5:31).

బారాకున్న దెబొరానే ప్రజలు హర్షింతురు. ఆమె వహించిన పాత్రను బట్టి కాదు గాని దానిని ఆమె ఎట్లు వహించెనో దానిని బట్టి హర్షింతురు. దెబోరా వంటి స్త్రీలు నేడు మన సంఘములలో యున్నారు. బోధకులు హితబోధ చేయునట్లు వారు సువార్తికులను ప్రోత్సాహింతురు. అవసరమైన సంగతులను వారు సంఘ పెద్దలు దృష్టికి తెచ్చుదురు. చాల సంఘాలలో పురుషులకన్నా స్త్రీలే ఎక్కువ బైబిలు జ్ఞానము గల వారున్నారు. వారు భయముతో కూడిన ప్రవర్తనను బట్టి తమ కుటుంబములను విశ్వాసములో బలముగా యుంచ గలిగారు (1పేతురు 3:2). వారి ప్రశాంతత, అణకువ, విధేయత,